బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

వైస్ఎంపీపీ స్వరూపరెడ్డి ఐదేళ్ల పదవీ కాలం ముగింపు సందర్భంగా పౌర సన్మానం

తాండూరు రూరల్, జూలై 3: బీఆర్ఎస్ హయాంలోనే పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని తాండూరు మండల వైస్ ఎంపీపీ స్వరూపరెడ్డి అన్నారు. బుధవారం కోటబాసుపల్లి మాజీ సర్పంచ్ కె.నాగార్జున ఆధ్వర్యంలో స్థానిక ఎంపీటీసీ, మండల వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి ఐదేండ్ల పాటు పదవిలో కొనసాగిన సందర్భంగా ఘనంగా పౌర సన్మానం జరిగింది. ఈ సంద ర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ హయాంలో గ్రామంలో సీసీ రోడ్లు, పల్లె ప్రగతి సాధించామని తెలిపారు. ప్రజలకు తాగునీటి వసతి, కనీస సౌకర్యాలు కల్పించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు కూడా ఇప్పించామని పేర్కొన్నారు. గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌలికసదుపాయాలు కల్పించామని వివరించారు. డీసీసీబీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి గ్రామంలో ఒక టీంగా ఏర్పడి పాఠశాల, గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు గుర్తు చేశారు. మాజీ సర్పంచు నాగార్జున మాట్లాడుతూ వైస్ఎంపీపీ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజప్ప, మాజీ ఎంపీటీసీ గౌడి వెకంటేశం, మాజీ వైస్ ఎంపీపీ మొగులప్ప, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రామ్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు

ఎంపీపీ అరవిందరావును సన్మానిస్తున్న అధికారులు, గ్రామస్తులు

పరిగి, జూలై 3: రంగాపూర్ ప్రజలు తనకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించారని పరిగి ఎంపీపీ కరణం అరవిందరావు పేర్కొన్నారు. ఇందుకు గ్రామస్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ అరవిందరావు పదవీకాలం పూర్తికావస్తున్న సంద ర్భంగా బుధవారం రంగాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికారులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అయిదేండ్ల కాలంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేశానన్నారు. అనేక పర్యాయాలు గ్రామస్తులు తనకు సహకారం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ కృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి తేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణాలు: మున్సిపల్ చైర్మన్

పరిగి, జూలై 3:ప్రతి వార్డులో సీసీ రోడ్డుతోపాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. బుధవారం పరిగి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో రూ.4లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, కౌన్సిలర్లు అర్చన, ఎదిరె క్రిష్ణ, టి.వెంకటేశ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, నాయకులు బి.రవికుమార్, మౌలానా, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య పాల్గొన్నారు. కాగా ప్రధాన రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు. బుధవారం పరిగి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీని ఆయన సందర్శించి మొక్కలు పరిశీలించారు. మొక్కలను ప్రతి ఇంటింటికీ పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆయన ఆదేశించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

బొంరాస్‌పేట, జూలై 3 : మండలంలోని తుంకిమెట్ల ప్రాథమిక పాఠశాలలో బుధవారం గీతాజ్ఞాన గురుభక్త మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను మండలి వ్యవస్థాపకుడు రామబ్రహ్మానందస్వామి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం భద్రయ్య, ఉపాధ్యాయులు ఉమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ పాల్గొన్నారు.

రైతులు, నిరుద్యోగులే సర్కార్ ప్రాధాన్యత

శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

బంట్వారం (కోట్‌పల్లి), జూలై 3: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నదని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బుగ్గపూరంలో నిర్వహించిన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏకకాలంలో రూ. రెండు లక్షల రుణమాఫీ ప్రకటించిందని, దాన్ని వెంటనే అమలు చేసి రైతులకు అండగా ఉంటుందన్నారు. దీంతో పాటు, రైతు భరోసాను సైతం త్వరలో అందిస్తున్నదన్నారు. ఇదే కాక తాండూరు, కోట్‌పల్లి, వికారాబాద్ రోడ్లను మరింత అభివృద్ధి చేసేందుకు ఇక్కడి నాయకులు, ప్రజా ప్రతినిధులు అనేక మార్లు వినతులు చేస్తున్నారని, వీటిని వెంటనే అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. దీంతో పాటు ధారురు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ సొంత భనాన్ని నిర్మించేందుకు, అదే విధంగా కోట్‌పల్లి నూతన మండలంగా ఏర్పడడంతో ఇక్కడ పోలీస్ స్టేషన్‌కు సొంత భవనం లేదని, దీన్ని సైతం నిర్మించేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అంజయ్య, వైస్ చైర్మన్‌గా నారాయణ రెడ్డితో పాటు పాలక వర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కాగా రాంపూర్ గ్రామంలోని మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను స్పీకర్ సందర్శించి పరమార్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పి లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ ధారా సింగ్, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ రియాజ్, నాయకులు అయూబ్ అన్సారి, వహీద్‌మీయా పాల్గొన్నారు.

త్వరలో జాబ్ క్యాలెండర్

నిరుద్యోగులు ఎలాంటి నిరాశకు గురి కావద్దని, త్వరలో ప్రభుత్వం లక్షా 70 వేల ఉద్యోగాలను

సమావేశంలో మాట్లాడుతున్న శాసన సభస్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

భర్తీ చేస్తున్నదని, ఇందుకు సంబంధించి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుందని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలియజేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు అనవసరంగా ప్రతి పక్షాల మాటలకు రెచ్చి పోయి, ఆందోళనలకు దిగడం సబబు కాదన్నారు. ఇక్కడ అధికారంలో లేని బీజేపీ, ప్రాంతీయ పార్టీల మాటలు వినకుండా అభ్యర్థులు డీఎస్సీకి హాజరై ఉద్యోగాలు సాధించాలన్నారు. డీఎస్సీ ఇది ఒక్కటే కాదని, ఉపాధ్యాయ ఖాళీలు అయిన ప్రతి సారి మళ్లీ డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రణాళికలు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

మర్పల్లి, జూలై 3: ఇటీవల పార్లమెంట్‌లో హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్‌లో హిందువుల మనోభావాలను గాయపరిచే విధంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేశ్ యాదవ్, బీజేపీ నాయకులు లక్ష్మణ, మధుకర్, రఘుపతి, రవీందర్‌రెడ్డి, యాదవ్ రెడ్డి, గణేశ్, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకులకు విశ్రాంతి ఉండదు



సన్మానం పొందిన ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, జూలై 3 : ప్రజాసేవకులకు విశ్రాంతి ఉండదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీల పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉండటం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు పదవీ విరమణ లేదన్నారు. నిరంతరం ప్రజాసేవకులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కొల్లం చెరువును సందర్శించిన అధికారులు

బంట్వారం, జూలై3: రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కొల్లం చెరువు ప్రదేశాన్ని ఎస్ఈ ఐసీ రంగారెడ్డి బుధవారం సందర్శించి పరిశీలించారు. చెరువు అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. చెరువు తూము, కాలువ నిర్మాణం, ఆయకట్టు ప్రదేశం అభి వృద్ధి అలుగు లాంటి పనులను పరిశీలిం చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచా రం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి యాద గిరి, అలంపల్లి శ్రీనివాస్, హరిశ్వర్‌రెడ్డి ఉన్నారు.

కస్తూర్బా పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేక నీటిలో బ్లీచింగ్ పౌడర్ కలుపుకొని తాగిన వైనం

కులకచర్ల, జూలై 3: హాస్టల్‌లో ఉంటూ చదువుకోవడం ఇష్టం లేక ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినన ఘటన కులకచర్ల మండల కేం ద్రంలో బుధవారం జరిగింది. మండల కేంద్రానికి చెందిన సునీత, రాములు దంపతుల కుమార్తె మధుశాన్వి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో 6వ తరగతిలో 15 రోజుల క్రితం చేరింది. తల్లిదండ్రుల ఒత్తిడితో హాస్టల్‌లో చేరిన విద్యార్థిని హాస్టల్‌లో ఉండటానికి ఇష్టం లేక పోవడంతో పలుమార్లు తల్లిదం డ్రులకు ఫోన్ చేసి తాను హాస్టల్‌లో ఉండను ఇంటికి వస్తాను అని కోరినా వారు అక్కడే ఉండి చదవాలని గట్టిగా చెప్పడంతో విద్యార్థిని నీటిలో బ్లీచింగ్ పౌడర్‌ను కలుపుకొని తాగింది. గమనించిన ఉపాధ్యాయులు ఆమెను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి ప్రాథమిక వైద్యం చేసిన అనంతరం పరిగి సివిల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నిలోఫర్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ విషయంపై పాఠశాల ఎస్‌వో దేవిని వివరణ కోరగా విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి బగానే ఉందని తెలిపారు. విద్యార్థినికి హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేదు అని తల్లిదండ్రులకు తెలియజేశామని తెలిపారు.

దోమల నివారణతోనే వ్యాధులకు అడ్డుకట్ట

దోమల నివారణ మందు పిచికారి చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య

పరిగి, జూలై 3: దోమల నివారణతోనే సీజనల్ వ్యాధులు రాకుండా అడ్డుకట్ట వేయవచ్చని పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, 4వ వార్డు కౌన్సిలర్ వారాల రవీంద్ర పేర్కొన్నారు. డెంగ్యూ నివారణలో భాగంగా బుధవారం పరిగి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు మురికి కాలువలలో దోమల నివారణ మందును వారు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దోమలను పూర్తి స్థాయిలో నివారించడం ద్వారా డెంగ్యూ మహమ్మారి వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. మురికి నీరు, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. నిలువ ఉండే నీటిలో దోమలు గుడ్లు పెడతామని, దోమల వ్యాప్తికి ఇవే కారణమని అన్నారు. ఇండ్ల పరిసరాల్లో నీరు నిలువకుండా, పాత సామాగ్రిలో వర్షపు నీరు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జగన్నాథ్‌రెడ్డి, వైద్య ఆరోగ్య, మెప్మా ఉద్యోగులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మత్తు పదార్థాల నిర్మూలన

వికారాబాద్, జూలై 3 : మత్తు పదార్థాల నిర్మూలన కోసం సమష్టిగా కృషి చేయాలని, గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవని జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. బుధవారం వీసీ కాన్ఫరెన్స్ హాలు నందు ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్, రెవెన్యూ, అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల నందు యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మత్తు పదార్థాలపై, వాటి వల్ల కలుగు అనర్థాలపై అవగాహనను కల్పించాలన్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ గంజాయి వినియోగదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమా లను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సుధీర్‌కుమార్

ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కార్యక్రమాలపై, వారి దినసరి చర్యల పై పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిప్యూటీ డీ ఎంఅండ్‌హెచ్‌వో జీవ రాజ్, ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి , సీఐ వెంకటేశ్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు బ్యాగ్స్, మ్యాట్స్ పంపిణీ

తాండూరు రూరల్, జూలై 3 : మారుమూల గిరిజన విద్యార్థులు బాగా చదువుకోవాలని తాండూరు మండల, రాంపూర్‌మీదితండా హెచ్ఎం మనోహర్ అన్నారు. బుధవారం అంకిత అసోయేషన్ నిర్వహకులు విద్యార్థులకు బ్యాగులు, కూర్చోవడానికి మ్యాట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యాక్రమంలో ఏఎపీసీ చైర్మన్ అనూష, మాజీ చైర్మన్ శంకర్, నర్సింహులు ఉన్నారు.

రైతు భరోసాకు పరిమితి ఉండాలని తీర్మానం

సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్

బంట్వారం, జూలై 3: 'రైతు భరోసా' పథకానికి భూ పరిమితి ఉండడం మంచిదని బంట్వారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సభ్యులు బుధవారం తీర్మానం చేశారు. బుధవారం వైస్ చైర్మన్ సుధా కర్‌గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రభుత్వం రైతులకు ఇస్తున్న నగదు మొత్తం చెల్లింపులకు భూమి పరిమితి ఉండాలని, ఇది గరిష్ఠంగా 10 ఎకరాలుగా ఉండాలని మెజార్టీ సభ్యులు ప్రతి పాదించారు. ఒకరిద్దరు సభ్యులు పరిమితి అవసరం లేదని చెప్పగా, మరి కొందరు పాత విధానాన్నే కొనసాగించాలన్నారు. తీర్మానాన్ని పై స్థాయి అధికారులకు పంపనున్నట్లు డీసీవో ఈశ్వరప్ప తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

బొంరాస్‌పేట, జూలై 3 : అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బొం రాస్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మెట్లకుంట గ్రామంలో జరిగింది. ఎస్సై అబ్దుల్ రవూఫ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన బైరం నర్సింహులు కూతుళ్ల పెండ్లిండ్లకు అప్పులు చేశాడు. అప్పుల బాధ భరించలేక బుధవారం మధ్యాహ్నం ఎల్లమ్మ చెరువు కట్ట సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు భార్యకు విష యం తెలిపారు. భార్య మొగులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు..



మర్పల్లి, జూలై 3 ః మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలితా రమేశ్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, ఎంపీడీవో రాజమల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు బాల్‌రెడ్డి, బిచ్చయ్య, రవీందర్, మల్లేశం, మాజీ సర్పంచులు నూరొద్దీన్, ప్రభాకర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు..

నేడు సన్మాన సభ..

పూడూరు, జూలై 3 మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఐదు సంవత్సరాల పదవీ కాలం ముగిసిన ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులకు సన్మాన సభ నిర్వహిస్తునట్లు ఎంపీడీవో పాండు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. పూడూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16K to 18K ఏజెంట్ కమీషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన
సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, బాకారం జాగీర్ గ్రామం వద్ద గల, సర్వే నం. 106AA, 106EE2లో ఎ.0-20 గంటల మొత్తం విస్తీర్ణపు వ్యవసాయ భూమిని (సరిహద్దులు: ఉత్తరం: కొండకల్ల సాయిలు భూమి, దక్షిణం: కొండకల్ల హరినాథ్ భూమి, తూర్పు: కొండకల్ల ఎల్లయ్య భూమి, పడమర: 32'-0" వెడల్పు రోడ్ సర్వే నం. 106AA, 106EE2) దాని యజమాని మరియు స్వాధీనదారు శ్రీ సలీమ్‌ఖాన్ తండ్రి వామీద్ ఖాన్, నివాసం: హిమాయత్‌నగర్ (గ్రా), మొయినాబాద్ (మం), రంగారెడ్డి జిల్లా వారి నుండి కొనుగోలు చేయదలిచారు. మరియు నా క్లయింట్ భూమి యజమానికి టోకెన్ అడ్వాన్స్‌ను చెల్లించారు మరియు అతని పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్‌ను పొందదలిచారు. పైన తెలిపిన సదరు భూమిపై ఏదేని క్లెయిమ్, హక్కు టైటిల్ ప్రయోజనం లేదా స్వాధీనతా కలిగి ఉన్న ఎవరేని వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా దిగువ సంతకందారుకు సంబంధిత డాక్యుమెంటరి రుజువుతో వారి అభ్యంతరాలను దాఖలు చేయవలెను లేనిచో సదరు లావాదేవీ పూర్తిచేయబడును మరియు ఆతరువాత ఎలాంటి అభ్యంతరాలు అనుమతించబడవు.
సం/- డి. సంగప్ప, B.Sc., LL.B, అడ్వకేట్
ప్లాట్ నం. 103, శ్రీ వెంకటసాయి నిలయం, ప్లాట్ నం. 149, స్నేహితహిల్స్, ఫేజ్-I, పీరంచెరువు, PBEL సిటీ సమీపాన, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా- 500086, తెలంగాణ
సెల్ : 9666135775

విద్యుత్తు సమస్యను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

ఎంపీపీ, జడ్పీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట, జూలై3: మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ కాలె భవాని అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కొందరు సభ్యులు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, రైతుబంధు నేటికి కూడా అందలేదని తెలుపగా అధికారులు కలుగ జేసుకుని ప్రభుత్వం నుంచే రాలేదు అని సమాధానం ఇచ్చారు. గ్రామాల్లో కరెంట్ ఎప్పుడు వస్తాదో, ఎప్పుడు పోతదో కూడా తెలియని పరిస్థితి నెలకొందని సభ్యులు ఆవేదన వ్యక్తంజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ విద్యుత్తు విషయంపై సంబంధిత అధికారులు మాత్రం దృష్టి సారించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జయమ్మ, పీఏసీఎస్ రాంరెడ్డి, ఎంపీడీవో అనురాధ, సూపరిం టెండెంట్ అజయ్, ఏఈ, సీఐ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీపై జాగ్రత్తలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్, జూలై 3ః ఆహార పదార్థాల దుకాణాల్లో శుభ్రత పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి దుకాణ యజమానులను హెచ్చరించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హోటల్స్, రెస్టారెంట్స్, బేకరీ షాప్స్, తినుబండారాలు ఆహార పదార్థాల వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుళ్లిన ఆహార పదార్థాలను నిల్వ ఉంచినట్లు గుర్తిస్తే..ఎటువంటి నోటీసు లేకుండా తక్షణమే సీజ్ చేస్తామన్నారు. పరిసర ప్రాంతాలు కూడా శుభ్రంగా ఉండేవిధంగా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నిర్వహణ దారులు విధిగా అన్ని రకాల ఆరోగ్య పరమైన పరీక్షలు చేయించుకోవాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు ఆ రిపోర్టులు చూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668
: 80966 77962